

ఎలర్జీ

వింధ్యవాసిని

రాత్రి తొమ్మిది గంటలయుంటుంది. 'నవజీవన్ నర్సింగ్ హోమ్'లో కారిడర్లు, వరండాలు, డ్యూటీ రూముల్లో తప్ప, మిగతా గదుల్లో లయిట్లన్నీ ఒక్కొక్కటిగా ఆరిపోతున్నాయి.

ఆఖరి రౌండ్స్ ముగించుకుని వచ్చిన డా॥ శంకర్రావుకి పోర్టికో దగ్గిర నిలుచుని ఉన్న నైట్ డ్యూటీ వాచ్‌మెన్ చెయ్యెత్తి సలాం చెప్పాడు. డాక్టరు సమాధానంగా తల పంకించి ఒక్క క్షణం నిలుచున్నాడు.

పది నిముషాల క్రితం తుంపరగా మొదలయిన వాన జల్లుగా మారింది. చేతిలో ఉన్న గొడుగును విప్పి తీసి తలమీదుగా పట్టుకుని పోర్టికో దాటి ముందుకు అడుగులు వేసాడు డా॥ శంకర్రావు.

డాక్టరుగారి ఇరవయ్యేళ్ళ శ్రమ ఫలితంగా ఈ స్థితికి వచ్చిన 'నవజీవన్'కి వెనుకవయిపున కొన్ని గజాల దూరంలో ఉన్నది ఆయన నివాస గృహం.

రెండు నిముషాల్లో ఇల్లు చేరుకున్నాడు డాక్టరు.

ఇట్లాంటి వాతావరణంలో, ఆయన రోజుకు ఎన్ని కప్పుల టీ తాగుతారో లెక్కే ఉండదు.

"టీ తాగుతారా, ఏకంగా భోజనం చేద్దామా?" అడిగింది ఆయన భార్య సుభద్ర.

"భోజనం రెడీనా ?" అడిగాడు డాక్టరు కోటు విప్పి ఆమె చేతికి అందిస్తూ. ఇంట్లో ఉన్నది ఇద్దరు. పదార్థాలు వేడిగా ఉంటాయని, సుభద్ర మామూలుగా ఏడు గంటలకిగానీ వంట మొదలుపెట్టదు.

"ఓ. వడ్డించేయమంటారా ?"

నిజానికి వారున్న స్థితికి స్వయంగా వంట చేయవలసిన అవసరం ఆవిడకి లేదు. కానీ తను చేస్తే తప్ప డాక్టరుగారు తృప్తిగా భోజనం చేయరని తెలుసు. పైగా ఏ పనీ లేకుండా సోమరిగా కూర్చోవటం కూడా ఆవిడకి ఇష్టం ఉండదు. ఆవిడ హెచ్చుగా చదువుకోలేదు కాబట్టిగానీ, లేకుంటే నర్సింగ్‌హోమ్‌లో డాక్టరుగారికి సహాయంగా ఏ పనో కల్పించుకుని ఉండేది.

సోఫాలో కూర్చొని బూటు లేస్ విప్పబోయిన శంకర్రావు, ఫోను గణగణమనటంతో ఆ పని మానేసి లేచి రిసీవర్ అందుకుని, "హలో" అన్నారు.

మాట్లాడుతున్న స్వరాన్నిబట్టి, తనకు పరిచయస్తులయితే మనిషిని గుర్తుపట్టెయ్యగలడు ఆయన. మాట్లాడుతున్నది, టవున్లో పెద్ద వ్యాపారస్తుల్లో ఒకరుగా చెప్పుకోవలసిన, అప్పైన తన బాల్యస్నేహితుడు అయిన రాజరత్నం అని గుర్తించాడు.

"శంకరం నువేనా మాట్లాడుతున్నది ?"

"నేనే, ఏమిటి అంత ఆదుర్దా ?"

"అమ్మాయి పరిస్థితి ఏమీ బాగాలేదురా. నువ్వు వెంటనే రావాలి."

"అసలేమయింది ? మొన్న బజార్లో కన్పించి బాగానే మాట్లాడిందే."

"దాని జబ్బు ఎప్పుడూ ఇలా సడన్‌గానే కదా? బొత్తిగా ఊపిరి అందక అవస్థ పడుతోందిరా" రాజరత్నం స్వరంలో జీర, శంకర్రావుని కదిలిస్తోంది.

అయినా చకచక క్షణాల్లో ఆలోచించింది అతని బుర్ర.

"చూడు రాజా, నేనొక మాట చెబుతా విను. నేను అక్కడికి రావటంకన్నా, నువ్వు పాపని తీసుకొని ఇక్కడికి రావడం త్వరగా చేయచ్చు కదూ ? ఆ పనే చెయ్యి. అవసరమయితే, రెండ్రోజులు నర్సింగ్‌హోమ్‌లో ఉంటుంది సరేనా ?"

ఫోన్ పెట్టేస్తూ, "ఇదిగో సుభద్రా, ప్రస్తుతానికి భోజనం వాయిదా వేసెయ్యి. వేడిగా టీ ఇచ్చెయ్యి చాలు" అని భార్యని కేకేశాడు డాక్టరు.

టీ కప్పు తెచ్చి ఇస్తూ, "ఎవరండీ ఫోన్లో మాట్లాడుతున్నది ?" అనడిగింది సుభద్ర.

అప్పటికే కోటు వేసేసుకున్నాడు శంకర్రావు. "ఆదేనోయ్ మన రాజరత్నం వాళ్ళమ్మాయి సంధ్య లేదూ, ఆ పిల్లకి మళ్ళీ ఇస్నోఫీలియా ఎటాక్ అయినట్లుంది. బ్రీత్‌లెస్‌గా ఉందట. నర్సింగ్‌హోమ్‌కి తీసుకురమ్మన్నాను" టీ తాగుతూ విషయం వివరించాడు.

"తిరిగి రావటం ఆలస్యం అవుతుందా ?"

"ఉహు, అంత ప్రమాదం ఏమీ ఉండదు. ఆ జబ్బుగుణం అది. చూసేవాళ్ళకి చాలా భయంగా, బాధగా ఉంటుంది. పావుగంటలో వచ్చేస్తా. "అయితే ఉండండి, నేనూవస్తాను ఇంట్లో విసుగ్గా ఉంది. అలాగే సంధ్యనుచూసినట్టూ ఉంటుంది" అంటూ సుభద్ర కూడా బయలుదేరింది ఆయన వెంబడే.

*   *   *

సంధ్య పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. కారు దిగి తండ్రి ఒకవయిపు, నర్సింగ్‌హోమ్ సిస్టర్ రజని ఒకవయిపు పట్టుకోగా లోపలికి నడిచివచ్చింది. తెరలు తెరలుగా వస్తున్నదగ్గుతో, మనిషంతా అదిరి పోతూంది. కళ్ళనిండుగా నీరు. ఎగిరిపడుతున్నగుండెలు, ఆమెకు ఊపిరి అందటం ఎంతకష్టంగా ఉన్నదీ చూపుతున్నాయి. లోపల ఊపిరితిత్తులు రాసుకుంటు న్నాయా అన్నట్లుగా వింతశబ్దం బయటికే వినిపి స్తోంది.

"ఏమ్మా, అయిస్క్రీం గాని తిన్నావేమిటి ?" అడిగాడు డాక్టరు.

చల్లటి పదార్థాలు సంధ్య ఒంటికి పడవు. అందుకనే ఆయనలా అడిగేడు.

"లేదంకుల్" ఆమాట బయటికి రావటమే చాలాశ్రమ అయిందా అమ్మాయికి.

అప్పటికే డాక్టరుగారు ఆమెకోసం తయారు చేయించిన స్పెషల్ రూంలో బెడ్‌మీద గోడకునాలుగు దిళ్ళు ఆన్చి కూచోబెట్టారు సంధ్యని. కొంచెం అయినా దగ్గు తెరిపి ఇచ్చేదాకా, పడుకునేందుకు వీలులేదు.

సిస్టర్ రజని అందించిన సిరంజితో ఒక ఇంజక్షన్ చేశారు డాక్టరు, సంధ్యకి. బలవంతాన మూడురకాల బిళ్ళలు మింగించారు. వేడిగా కాఫీ తెప్పించి ఇచ్చారు.

"కొంచం సేపయితే రిలీఫ్ వస్తుంది. ఏం భయంలేదు," అంటూ స్నేహితుడ్ని అవతలికి తీసు కుని వెళ్ళాడు, శంకర్రావు.

అడ్మిట్ చేసుకున్న ప్రతీ పేషంటునీ స్వయంగా శ్రద్ధగా చూసుకునేందుకు అవసరం అయేంతమంది స్టాఫు ఉన్నారక్కడ. అందుకని పేషంటు కుటుంబ సభ్యులెవరయినా చూసి వెళ్ళాలిసిందే తప్ప, అక్కడ ఉండనివ్వరు. ఈ రూలు, చేరిన వారు డాక్టర్ శంకర్రావుకి కావలసిన స్నేహితులయినా సరే సడలించటం అంటూ ఉండదు.

రాజరత్నం వెనుకే సూటులో ఉన్న యువకుణ్ని ఎవరా? అని చూశాడు డాక్టరు.

"మా మేనల్లుడు మధుసూదనం. గుర్తు పట్టలేదూ?" ప్రశ్నిస్తూనే పరిచయం చేశాడు, రాజరత్నం.

"ఈ అబ్బాయి అమెరికాలోకదూ ఉండటం?" అడిగాడు శంకర్రావు.

"అయిదేళ్ళయి అమెరికాలో ఉన్నాడు. ఏడాది కొక్కసారే లీవు తీసుకుని ఒస్తుంటాడు. స్వయానా మా చెల్లెలికొడుకే శంకరం. అమెరికాకు పంపించింది నేనేలే. ఇదో వచ్చేనెల్లో పెళ్ళికి ముహూర్తాలు అను కుంటున్నాం. ఇంతలో అమ్మాయికీ అవాంతరం…"

"అబ్బే ఇదో సమస్య కాదులే. ఆహారం, వాతావరణం— ఈ రెండు విషయాల్లో జాగ్రత్త తీసుకుంటే అసలు రానేరాదు."

"ఏమిటో శంకరం, ఆ మూడు ముళ్ళు పడిపోతే, నా బాధ్యత తీరిపోతుంది. అమెరికాలో వైద్యానికి లోటేముంది? అల్లుడే బాగు చేయించు కుంటాడు."

సిస్టర్ రజనికి సంధ్య బాధ్యతను ఒప్పజెప్పి, ఇంటికి బయల్దేరారు డాక్టర్ శంకర్రావు దంపతులు.

దారివెంబడి రాజరత్నం, అతని కుటుంబం, అతనికీ డాక్టరుకీ మధ్యనున్న స్నేహం ఈ విషయాలే చర్చించుకున్నారు ఇద్దరూ.

భోజనాలు ముగించుకుని, చెరొక పుస్తకం పుచ్చుకుని, మంచాలమీద మేనువాల్చారు శంకర్రావూ, సుభద్ర.

ఏదో మెడికల్ జర్నల్‌లో గుండె జబ్బుకి సంబంధించిన వ్యాసాన్ని దీక్షగా చదువుతున్నాడు డాక్టరు.

'రాజాజీ రామాయణం' చదువుతున్న సుభద్రకి అక్షరాలమీద మనసు నిలవకుండా, పదేపదే సంధ్య ముఖమే గుర్తొస్తోంది.

"ఏమండీ, ఇంతకుముందు కూడా ఆ అమ్మాయి రెండు మూడుసార్లు మన ఆస్పత్రిలో చేరింది కదూ ?"

"అవును. అప్పుడప్పుడు మామూలు జలుబు చేసి, అదే ఇస్నోఫీలియాలోకి తిరిగి కాస్త తలక్రిందులు చేస్తుంటుంది. ఇది నాలుగో సారనుకుంటా ఇక్కడ చేర్చుకోవటం. ఏం ?"

"ఏదో ఎలర్జీవల్ల వస్తుంటుందని మీరు అంటుంటే విన్నాను…"

పుస్తకం మూసి పక్కన పెట్టాడు డాక్టరు.

"కొంతమంది శరీరానికి, ఒక్కొక్క ఆహార పదార్థం సరిపడదు. ఆ పదార్థం తిన్న రోజున జబ్బు తిరగబెడుతుంది. వాతావరణంలో హఠాత్తుగా

జలుబు వల్ల ఓ మంచి రోజును పాడవనివ్వకండి

జలుబును పోగొట్టుకోవచ్చు

ముక్కు కారడం, ముక్కు దిబ్బెడ. తలభారం, గొంతు నొప్పి. గుండెలో కఫం చేరడం లాంటివన్నీ మీ మంచి రోజుల్ని పాడు చేస్తాయి. అయితే. ఈ లక్షణాలుగల జలుబునుంచి <u>ఉపశమనానికి</u> ఓ మార్గం <u>ఉంది</u>.

జలుబు మందుతో వాటిని ఎదుర్కోండి

ఏ ఇతర జబ్బుకో చికిత్స చేసినట్టు జలుబుకి చికిత్సచేస్తే చాలదు. జలుబు లక్షణాలకు లోనైన అన్ని చోట్లా ఒకే మారుగా పనిచేసే ప్రత్యేకమైన మందే వాడండి.

కోల్డరిన్ కేవలం జలుబు కోసమే

మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అన్ని జలుబు లక్షణాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది కోల్డరిన్. దీనిలోని ప్రత్యేకమైన ఔషధ పదార్థాలు జలుబు లక్షణాలుగల అన్నిచోట్లా కలిసికట్టుగా పనిచేస్తాయి. పైగా మీ శరీరంలో నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి దీనిలో ఉంది. మీకు జలుబు చేస్తే, దానికి ప్రత్యేకమైన జలుబు మందే వేసుకోవడం ఉత్తమం.



కోల్డరిన్

జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది

CASBC-64-232 TL

వచ్చే మార్పులు కూడా కొంతమంది తట్టుకోలేరు చాలామట్టుకు ఇలాంటి ఎలర్జీవల్ల ఎటాక్ వస్తూంటుంది."

"..................."

"ఏమిటి వివరాలన్నీ అడిగి ఆలోచనలో పడిపోయావే."

"అహ మరేంలేదు. ఆ పిల్లని చూస్తే, దేనికోసమో చాలా బాధపడుతున్నట్లుగా ఉంది. కళ్ళు చూస్తే, బాగా ఏడ్చిందేమో అనికూడా అనిపించింది."

"ఛ! ఎందుకేడుస్తుంది? లక్షాధికారి కూతురు. దేనికీ తక్కువలేదు. రేపోమాపో పెళ్ళయితే అమెరికా వెళుతోంది కూడాను."

"అహ. వెంట ఉన్న అబ్బాయేనా మీ స్నేహితుడి మేనల్లుడు. మీరేమయినా అనుకోండి. ఆ కుర్రాడు, ఈ పిల్ల అందం ముందు దిగదుడుపే. కాకి ముక్కుకు దొండపండులా ఉంటుంది."

"పోదూ! అబ్బాయిలకి అందం ఏమిటి? చదువు, సంపాదనా ఉంటే చాలదూ? లక్షలు ఖర్చు చేసి స్వయంగా అల్లుడ్ని చదివించుకున్నాడు మా రాజరత్నం. అంతా కూతురి సుఖం కోసం కాదూ?..." అవునోయ్ అన్నట్లు వివరాలు అన్నీ అడుగుతోంటే గుర్తొస్తోంది నాకు. పాపం, ఆ అబ్బాయి దురదృష్టం ఏమిటో, అతను ఏడాదికొకసారి వచ్చినప్పుడల్లా ఈ పిల్లకిలా అయి మంచం ఎక్కుతుంది. పెద్ద జబ్బు కాదనుకో. అయినా సరదాగా గడపాల్సిన వయసు. అంత దూరం నుండీ వస్తాడా, కాబోయే భార్య, మరదలు – ఈ పిల్లకిలా అవటం, ఆ అబ్బాయి కెంత బాధగా ఉంటుందో."

"బాధా? ఆ అబ్బాయిని చూస్తే అలా కనిపించలేదే" సాలోచనగా అన్నది సుభద్ర.

ఆవిడ మనసులో ఉన్నదేమిటో శంకర్రావుకి అర్థం కాకుండా ఉంది. "ఏమండీ, మనలో ఒక్కొక్కరంటే, ఒక్కో మనిషికి సరిపడదనుకోండి. అదీ ఒకరకమయిన ఎలర్జీనే కదూ? ఇలాంటి ఎలర్జీ శరీరంమీద ఎట్లా పని చేస్తుందో ..."

"ఏమో, నేను మామూలు డాక్టర్నే కానీ, సైకో ఎనలిస్ట్‌ని కాను. అయినా ఈ విషయంలో నీ ఆలోచనకి ఆధారం ఏదీ ఉన్నట్లు నాకు తోచదు" దుప్పటిని కాళ్ళమీదుగా కప్పుకుంటూ అన్నాడు డాక్టరు.

* * *

సంధ్యకి పూర్తి నయం అవటానికి మూడు రోజులు పట్టింది. ప్రతిరోజూ ఏదో ఒక సమయంలో సుభద్ర ఆ అమ్మాయిని చూసి, పరామర్శించి వస్తోంది.

"ఏమ్మా ఇవాళ ఇంటికెళ్ళిపోతావా?" అని డాక్టరు అడిగితే, "ఫర్వాలేదంకుల్. ఇంకో రెండు రోజులు ఉండమన్నా నాకేం అభ్యంతరం లేదు" అని చిరునవ్వుతో జవాబిచ్చింది ఆ అమ్మాయి.

వెంబడేవచ్చిన భార్యతో, "చూశావా? సంధ్యకిక్కడి వాతావరణం బావుంటుందట. ఎప్పుడు చేరినా ఇంతే, మరో రెండురోజులు ఎక్కువే ఉండి





వెళుతుంది'' అని గర్వంగా చెప్పాక న్నాడు శంకర్రావు. సుభద్రకిది ఆశ్చర్యంగా ఉంది. ఆవిడ అప్పుడప్పుడు తెలిసిన వారున్నా లేకపోయినా, ఊరికే వచ్చి రోగులందర్నీ పరామర్శిస్తూ ఉంటుంది. ఇలా వెళ్ళమన్నా ఉంటానని కోరుకున్న పేషంటును ఆవిడ మునుపెన్నడూ చూడలేదు. అందుకనే ప్రత్యేకించి పరిశీలనగా ఆ అమ్మాయి ముఖంలోకి చూసింది సుభద్ర.

* * *

ఆ వేళ ఆపరేషన్ అయిన ఒక పేషంటును ఒకసారి చెక్ చేయాలని రాత్రి పదిగంటలకి నర్సింగ్ హోమ్‌కి బయల్దేరాడు, డా. శంకర్రావు.

"సంధ్యను రేపు డిస్‌ఛార్జ్ చేస్తున్నాం. వచ్చేనెల మూడవ తేదీ పెళ్ళిరోజు కూడా నిర్ణయించేశారు.''

"అలాగా. ఇవాళ అటువయిపు రావటానికే కుదర్లేదండి. పదండి, మీతోబాటు వచ్చి, ఆ అమ్మాయిని పలకరిస్తాను'' అంటూ సుభద్రకూడా బయలు దేరింది.

సంధ్య గదిలోపలికి అడుగువేయబోతూ, లోపల మాటలు వినిపించి ఆగిపోయింది సుభద్ర.

మాటల్తోబాటు సన్నగా ఏడుస్తున్న శబ్దం కూడా వినిపిస్తోంది.

"ఊరుకో సంధ్యా. ఊరుకోవూ ? ఉద్యోగం కోసం శాయశక్తులా కృషి చేస్తున్నాను. నన్నునమ్ము. నువ్విట్లా బెంబేలుపడితే, నాకు ఇంకా అధైర్యంగా ఉంటుంది తెలుసా ?''

"ఆదే ఆఖరుసారనుకో మనం కలుసుకోవడం. మా బావతో పెళ్ళికి తేదీ కూడా నిర్ణయించేశారు మా నాన్న. ఇక్కడినుంచి డిస్‌ఛార్జి అయి ఇంటికి వెళ్ళాక, బయటికిరావటం కూడా కష్టమే. దెయ్యం లాగా ఎప్పుడూ నాకు కాపలాఉంటాడు మా బావ... ఓహ్... ఆ మనిషిని చూస్తేనే తేళ్ళు జెర్రులు పాకినట్లుంటుంది. మన ఖర్మ ఇట్లా వుంది. నాకు తెలుసు సత్యం — నీ గురించి నాన్నకు చెబితే ఈమాత్రం ముఖాలు చూసుకునే అవకాశం కూడా ఉండదు. ఒక్కసారి చెప్పిచూడు అంటావుగానీ ఆయన సంగతి నీకు తెలీదు సత్యం... ఆయన క్కావలసింది డబ్బు... దాన్ని సంపాదించగల యంత్రాల్లాంటి మనుషులు.''

క్యూరియాసిటీ చంపుకోలేక పోయింది సుభద్ర. దగ్గరగా వేసున్న తలుపులు కొద్దిగా తోసి కర్టన్ సందులోంచి శబ్దంలేకుండా తొంగిచూసింది. అక్కడ కిటికీవయిపు తిరిగి కూర్చుని సంధ్య ఒక్కర్తే ఉంది.

ఇంత దాకా ఆ పిల్ల ఎవరితో మాట్లాడు తున్నదీ అర్థం చేసుకోలేక మరింత పరిశీలనగా చూసింది సుభద్ర. కిటికీకి అవతల ఎవరో నిలుచుని ఉన్నారు. ఎవరో అతను పాతికేళ్ళలోపు వయసుం టుంది. ఒడ్డు పొడుగు ఆకారమే తప్ప, మసకచీకట్లో ఉన్న అతని ముఖకవళికలు తెలియటంలేదు.

"సాయంత్రం నుంచీ ఈ గోడ దగ్గిరే కాపలా కాస్తున్నా. మీ బావ, వాళ్ళమ్మగారు ఎంతకీ కదిలారు కాదు,'' అంటున్నాడు అతను.

"పోన్లే ఇంక వెళ్ళు సత్యం. సిస్టర్ టాబ్లెట్ ఇవ్వటానికొచ్చే టయిమయింది. ప్రతిరోజూ నిద్ర మాత్ర ఇస్తేగానీ నాకు నిద్రరాదని ఇస్తున్నారు తెలుసా ? నాకు నిశ్చింతగా నిద్ర రావాలంటే ఏం చేయాలో వీళ్ళకేం తెలుసు ?'' సంధ్య మాటల్లోని నిస్పృహ సుభద్ర హృదయాన్ని కదిలించివేస్తోంది.

కిటికీలోంచి సంధ్య తన చేతిని అవతలికి చాచి, రెండు క్షణాల తర్వాత లోపలికి తీసుకుంటూ, నీరసంగా "బై'' అనటం వినిపించింది.

చైతన్య రథం

ఆరకుంటే అగ్గి
ఆరిపోతే బుగ్గి
జీవ సహితం చైతన్యం
జీవ రహితం శూన్యం
అందుకే బ్రదర్
జీవిత మొక చైతన్య రథంగా
చేసుకోగల్గాలి నిత్యనూతనంగా
లక్ష్య నిర్ణయం జరిగిన చోట
పుడుతుంది చైతన్య స్రవంతి.

— కాణిపాకం లింగన్న

తలుపు పూర్తిగా తెరుచుకుని లోపలికి వెళ్ళింది సుభద్ర.

"ఒంట్లో ఎలా ఉందమ్మాయి ?'' అని అడుగుతూ సంధ్య పక్కనే మంచంమీద కూర్చుంది.

సంధ్యకి ఆశ్చర్యంగా ఉంది. ఆవిడ చాలాసార్లు తన్ని పలకరించటం, పరామర్శించటం జరిగిందికానీ, ఎప్పుడూ ఇలా పక్కన మంచంమీద కూర్చోలేదు.

సంధ్యకి చిన్నతనంలోనే తల్లి మరణించింది. అమ్మ అంటే ఎలా వుంటుందో ఆ అమ్మాయికి తెలీదు. అందుకే సుభద్ర పలకరింపులో కనిపించే ఆప్యాయత అంటే చాలా ఇష్టం.

"బాగుందాంటీ. రేపు ఇంటికి వెళ్ళిపోతున్నా.''

"మా ఇంటికి రాకుంటేనే... పోన్లే... పెళ్ళి చేసుకుని భర్తతో కలిసిరా. నిన్ను చూస్తే, అమెరికాలో ఉన్న మా మూడో పాపను చూసినట్లుంది. ఏమ్మా వస్తావా ?'' అంటూ, సంధ్య భుజంమీద చేయివేసి, ఆమె ముఖంలోకి పరీక్షగా చూసింది.

"పెళ్ళి అనగానే సహజంగా కలగాల్సిన ఉత్సాహం లేదేం తల్లీ. ఎందుకట్లా దిగులు పడినట్లుగా ఉన్నావ్. ఎక్కువగా వర్రీ అవటం, కళ్ళనీళ్ళు పెట్టుకోవటం, నీ ఆరోగ్యానికి మంచిది కాదు. ఎప్పుడూ నవ్వుతూ ఉండాలి. ఏదీ...'' అంటూ సంధ్య గడ్డం పట్టుకుని, ముఖాన్ని పైకెత్త బోయింది సుభద్ర.

అంతే ! కట్టతెగిన చెరువులో నీటిలా వచ్చేసింది ప్రవాహం. సుభద్ర ఒడిలో ముఖం దాచుకొని ఏడుస్తోంది సంధ్య. ఆ అమ్మాయినలా కాస్సేపు ఏడవనిచ్చి, తెరిపినపడ్డ తర్వాత, "ఇప్పుడు చెప్పు నీ మనసులో ఉన్న బాధ ఏమిటో... ఏటా మీ బావ వచ్చినప్పుడల్లా జబ్బు తిరగబెడుతుందని డాక్టర్‌గారు అన్నప్పుడే... నాకు అనుమానం వచ్చింది... నీకు అతనంటేనో...అతనితో పెళ్ళంటేనో అయిష్టం ఉండవచ్చని ... నువ్వు ప్రేమించిన అబ్బాయి పేరు సత్యం కదూ ? ... అతన్ని గురించి ఎవరికయినా చెప్పేవా ?''

"ఊహు ... అంత ధైర్యంలేదు...మా నాన్న అతని ప్రాణాలు తీయించినా ఆశ్చర్యంలేదు.''

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎ. కె ఆర్. – కాశీబుగ్గ

నేను ఒక క్షణం కనిపించకపోతే విరహం భరించ లేను అంటుంది. నేనేదడిగినా యిస్తాను అంటుంది. ఫోటో కావాలి అన్నాను. అభిమానం మనసులోనే దాచుకో అంది ......

★ అబ్బ పెద్ద మన్మథ కుంజా ! మీ మగ వాళ్ళు యిలాంటి పగటి కలలుకని తీరని కోర్కెలు తీర్చుకుంటూ వుంటారా అనిపిస్తూంది నాకు.

బి ఎ. – విజయనగరం

పెళ్ళి చేసుకున్నాను. ఇద్దరి పిల్లల్ని కన్నాను. ఎటువంటి చెడు అలవాట్లు లేవు. నేనంటే యిష్టం లేదని మా ఆవిడ పుట్టింటికి వెళ్ళిపోయింది. ఇలా చేస్తే ఏ ఆడదానిని నమ్మను ?

★ ఆడదానికి శరీరమొక్కటే వుండదయ్యా, మనసు వుంటుంది. దానికి ఆశయాలు ఆలోచనలు వుంటాయి. కొందరు భర్తలు — పిల్లల్ని కనడమే సంసారపు పరమావధి అనుకుంటారు ! కాని ఆడది సెక్సు మిషనుగా కాక, మనిషిగా చూడాలని కోరు కుంటుంది. అది చాలా మందికి — వినబడదు.

ఎమ్ వి. – బొబ్బిలి

కె. రా. గారూ ! రచనలలో ఇతివృత్తం — శిల్పం శైలి భాష వీటిలో దేనికి మొదట ప్రాధాన్యం యివ్వాలి!

★ నేను ఇతివృత్తానికీ, రీడబుల్ భాషకీ యివ్వాలని చూస్తాను.

కష్టసుఖాల్లో ఏది గొప్పదంటారు ?

★ సుఖమే. సుఖంలో కష్టాల గురించి ఆలోచించం. అలాగే కష్టాల్లో సుఖం గురించే — ఆలోచిస్తాం !

టి టి. ఎమ్. ఆర్. – పెదకాకాని

నా మీద కోపమా ? ఉత్తరాలకి జవాబులేదు?

★ కోపమా ? ఛ అలాంటిదేం లేదు. జవాబు 'రేపు' అనుకుంటా. అంతే — ఏ రోజుకా రోజు గడిచిపోతూ వుంటుంది.

బి. ఎస్. ఆర్. – కొత్తఢిల్లీ

ప్రశ్నావళి శీర్షికలో మీరిచ్చే జవాబులు నాలాంటి అనేకమంది దద్దమ్మలకి తెలివితేటలు ప్రదర్శించడమే కాక ఆనందాన్ని కలిగిస్తున్నాయి. మీలాంటి వారే మన గొప్ప వ్యవస్థకి సంస్కృతికి మూలస్థంభాలు మీరు లేకపోతే ప్రశ్నావళి ఆంధ్రపత్రికా సంగతి అటుంచి అఖిలాంధ్ర పాఠకలోకమూ ఏమై పోతుందోనని ఊహించడానికే భయంగావుంది. నమ్మండి ... రియల్లీ ఐ ఎంజాయ్ యువర్ పారడీ?

★ కొయ్ ! అని ఒక్క ముక్కలో అనేయ కలను. కాని రాజధానీ నగరపు నడిబొడ్డున నిలబడిన ఓ రావుగారికా యింత భేషజమా ? అన్న ఆశ్చర్యం నన్ను యింకా రాయించింది. అంతే. డియర్ మిస్టర్ రావు, మీ వ్యంగ్యం అందంగాలేదు అసహ్యంగా వుంది. కోడి కుంపటి కథలోలాగా — నేనూ నా ప్రశ్నావళీ లేకపోతే — మీలాంటి పాఠక జనం ఏమై పోతారోనన్న బెంగ మీకెందుకు ? మేధావులిచ్చే జవాబులున్నాయి. చదివి ఇంగితం పెంచుకోండి. కాస్తైనా ఎదగండి ! మరిచిపోయినన్నంటున్నారుగాని మన ఈనాటి సంస్కృతే భవంతికి మూలస్థంభాలు. మీలాంటి — సంకుచిత సంస్కార (మూడ్ !) వంతు లేనని తెలియని చిన్నదాన్ని కాదు నేను. ఢిల్లీ వెళ్ళినా మనో వైశాల్యం పెరగని మిమ్మల్ని చూస్తే జాలేస్తూంది. అంతే. ఈ ఉత్తరం ఏ సీరియల్ గురించో ఏ పెద్ద పత్రికకో రాస్తే పెద్దక్షరాలతో వేశేవారు ! యీసారి అలా చేయండి. గుడ్‌లక్ !

ఎం. బి ఏ. – ఇల్లెందు కాలరీస్

పత్రికల ఎడిటర్లు అందరూ ఏదో రంగంలో పేరు పొందిన వారిచే ప్రశ్నలకు జవాబులిప్పిస్తారు, కాని ఒక సామాన్యుని చేత యిప్పించరు ఎందుచేత ?

★ అందుకు మా సంపాదకులు భిన్నం — చూడండి— సాదా సీదా కంటే సాదా మనిషిని నాచేత యిప్పిస్తున్నారు. ఇప్పటికి నాకర్థంకాదు— ఏరోప్లేను ఎలా ఎగురుతోంది ? బల్లి కిందపడకుండా దూలాల మీద ఎలా పాకుతూంది ? చంద్రగ్రహణం ఎలా ఏర్పడతోంది— ఊహూ ప్రస్తుతం మా శీను చెప్పి చూశాడు సైన్సు అయినా అర్థం కాలేదు. 'నువ్వింత బుద్ధు వేంటి అమ్మమ్మ' అంటాడు. నా సామాన్యతకి— సర్టిఫికట్. ఇంతకు మించిన సామాన్య మేధ వుంటుందంటారా ?!

వి. వి. ఆర్. – విశాఖపట్నం

మనిషి తృప్తిగా జీవితం గడపడానికి ఏం చేయాలి ?

★ అవసరాలు, కోరికలు కంట్రోల్‌లో వుంచాలి

గుండాన దుర్గపూమి

ఈ మధ్య విశాఖలో జరిగిన రచయితల సభలు జయప్రదం అయ్యాయని భావిస్తున్నారా ?

★ ఎప్పుడు ఏం చేసినా — పొగిడేవాళ్ళూ తెగిడేవాళ్ళూ వుంటూనే వుంటారు సార్. అంచేత చేయాలన్న పట్టుదలను మాత్రమే మీరు హర్షిం చండి. అందుకు నేను పోతుకూచిగారిని అభినం దిస్తాను.

యస్ వి. ఆర్. – చినవంక

పవిత్రమైన దేవాలయాలపై సెక్సు శిల్పా లుండడానికి కారణం ?

★ సెక్సుకూడా పవిత్రమైనదే కదా ?

మనిషి యొక్క గమ్యస్థానం ఏమిటి ?

★ మనుగడ ... ఏ రోజు కా రోజు గడిపించడమే గగనమైపోతూంటే గమ్యం ఎవరు గుర్తుంచుకుంటారు ? ★

"సరే అయితే... నాకు చెప్పు జరిగిందంతా... మీ ఇద్దరి పెళ్ళీ ఎలా జరగదో నేను చూస్తాను."

మెల్లగా చెప్పుకొచ్చింది సంధ్య ... సత్యంతో తన పరిచయం, అది ప్రేమగా మారటం, అతని పేదరికం, మంచితనం, అతనికి తనమీదున్న అభిమానం, అతని ఉద్యోగ ప్రయత్నాలు అన్నీ వివరంగా చెప్పింది.

సరిగ్గా అప్పుడే డా. శంకర్రావు కూడా వివరాలన్నీ విన్నారు. "విన్నారుగా...మీరా అబ్బాయి కేదయినా ఉద్యోగం చూడాలండీ ... " భర్తని అభ్యర్థించింది సుభద్ర.

"అతని క్వాలిఫికేషన్ ఏమిటి ?"

"ఇంజనీరింగ్ పరీక్ష వ్రాసారంకల్."

"పోనీ అతనికింకో ఉద్యోగం అయేదాకా మన నర్సింగ్‌హోమ్‌లోనే ఏదో ఒకటి చూపించండి."

"ఇంజనీరు అయిన అబ్బాయి చేసే పనే ముంటుందిక్కడ ?"

ఎలర్జీ

"ఏమో ... నాకు తెలీదు ... ఏం పని చూపిస్తారో మీ ఇష్టం ... అతను రేపట్నించీ పనిలోకి వస్తాడు. ఇంక మీ స్నేహితుడికి చెప్పి ఒప్పించటమా, మనమే గుట్టుచప్పుడు లేకుండా వీళ్ళిద్దరికీ పెళ్ళి చేసెయ్యటమా — ఏది సులువో ఆలోచించండి."

"భలే చిక్కు తెచ్చిపెట్టావుగదమ్మాయ్ ... సర్లే నువ్వు విశ్రాంతి తీసుకో ... నీ సమస్య మీ ఆంటీ చేతిలో పెట్టేశావుగా ... ఇంక భయంలేదు... నిశ్చింతగా పడుకో."

"ఎందుకు పడుకోదూ ? ఇవాళ నిద్ర మాత్ర అక్కర్లేదని చెప్పెయ్యండి ... పదండి ... పోదాం" అని బయలుదేరింది సుభద్ర.

* * *

మూడునెలల తర్వాత ... ...

పోస్ట్‌లో ఉత్తరాలు మూడు వచ్చాయి. ఒకటి సుభద్ర పెద్దకొడుకు ఢిల్లీలో ఉన్నతని దగ్గర్నించీ, ఒకటి అమెరికాలో ఉన్న చిన్నకూతుర్నించీ, మూడోది సంధ్య దగ్గర్నించీ. ఆ అమ్మాయి భర్త సత్యానికి హైదరాబాదు, హెచ్. ఎ. ఎల్. లో ఉద్యోగం వచ్చి రెండు నెలలయింది.

మూడింట్లో ముందుగా చదవటానికి సంధ్య ఉత్తరాన్నే ఎంచుకుంది సుభద్ర. చాలా పెద్ద ఉత్తరం రాసింది. అందులో సగభాగం ఆంటీకి, డాక్టరంకుల్‌కీ కృతజ్ఞతలే ఉన్నాయి.

"ఇక్కడ బాగా చలిగా ఉంటోంది. అయినా నాకు జలుబుకూడా చెయ్యలేదు. ఈ వాతావరణం నీకు బాగా సూటయింది అంటున్నారు ఆయన." ఈ మాటలు చదివి తనలో తనే నవ్వుకుంది సుభద్ర.

"నీకు ఎలర్జీ కలిగించే పదార్థమేదో తెల్సి పోయిందిగా ? ఇంక ఇస్నోఫీలియా ఎందుకొస్తుంది" అనుకున్నది మనసులో. ★